మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 5.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 61 ‖ వెల (Price) రూ.6.50 | శ్రావణ మాసం ప్రారంభం

సోమవారం, సూర్యోదయం: 5-56, సూర్యాస్తమయం: 6-47. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి సాయంత్రం 6-04 వరకు. నక్షత్రం: ఆశ్లేష పగలు 3-21 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-33 నుంచి మర్నాడు ఉదయం 6-19 వరకు. రాహుకాలం: ఉదయం 7-33 నుంచి ఉదయం 9-09 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-47 నుంచి పగలు 1-38 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-21 నుంచి సాయంత్రం 4-12 వరకు. అమృతకాలం: పగలు 1-37 నుంచి పగలు 3-21 వరకు. శివనక్త వ్రతం ఆరంభం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



- యూపీలో పట్టాలు తప్పిన రైలు
- కాన్వాయ్ వీడి బైక్‌పై పరారైన కేంద్రమంత్రి
- 2050 తర్వాత ఎప్పుడైనా ప్రపంచం అంతం!
- అస్సాంలో 'లవ్ జీహాద్'కు జీవిత ఖైదు
- సెలబ్రిటీల మద్యం యాడ్స్‌పై కేంద్రం ఉక్కుపాదం!

..లోపలి పేజీల్లో




## పతకానికి అడుగు దూరంలో..

హాకీలో సెమీస్ చేరిన భారత్

క్వార్టర్స్‌లో బ్రిటన్‌పై విజయం

షూటౌట్‌లో తేలిన ఫలితం

'అడ్డుగోడ'లా నిలిచిన శ్రీజేశ్

-వివరాలు 'ఆట'లో..

# దళిత మహిళపై పోలీసుల దాష్టీకం




వారం క్రితం షాద్‌నగర్ పోలీసుల చిత్రహింసల్లో తీవ్రంగా గాయపడి.. నేటికీ సాయం లేకుండా నడవలేకపోతున్న బాధితురాలు

## దొంగతనం ఒప్పుకోవాలంటూ థర్డ్‌డిగ్రీ

### కొడుకు ముందే బట్టలు విప్పించి చిత్రహింసలు

- షాద్‌నగర్‌లో 'జైభీమ్' సినిమా తరహా లాకప్ హింస
- ఓ ఇంట్లో బంగారం కనిపించకపోవడంపై ఫిర్యాదు
- పొరుగున ఉన్న కూలీ కుటుంబంపై పోలీస్ అనుమానం
- మైనర్ కొడుకు సహా రాత్రంతా ఠాణాలో నిర్బంధం
- మహిళకు నిక్కర్ తొడిగించి మరీ చితకబాదిన పోలీస్
- బూటుకాళ్లతో తన్నుతూ.. రబ్బర్ బెల్ట్‌తో కొడుతూ..
- పోలీసుల దెబ్బలకు తాళలేక సొమ్మసిల్లిన మహిళ
- చివరకు ఫిర్యాదుదారు కారులోనే ఇంటికి పంపివేత
- విషయం బయటకురాకుండా బాధితులకు బెదిరింపు
- వారం కిందట ఘటన.. విచారణకు సీఎం ఆదేశం
- సీపీ కార్యాలయానికి ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి అటాచ్

హైదరాబాద్ సిటీబ్యూరో/షాద్‌నగర్, ఆగస్టు 4 (నమస్తే తెలంగాణ): ఒక దళిత మహిళ, ఆమె మైనర్ కొడుకును పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి పోలీసులు చిత్రహింసలకు గురిచేసిన ఘటన సైబరాబాద్ కమిషనరేట్‌లోని షాద్‌నగర్‌లో జరిగింది. మహిళ అని కూడా చూడకుండా నేరం ఒప్పుకోవాలని ఆమె బట్టలు విప్పించి, నిక్కర్ తొడిగించి చితకబాదారు. 9వ తరగతి చదువుతున్న కొడుకు ముందే మగ పోలీసులు బూటు కాళ్లు, తోలు బెల్ట్‌లతో కొడుతూ కర్కశత్వాన్ని చూపారు. స్పృహ తప్పి పడిపోయిన బాధితురాలిని, ఆమె కొడుకును అర్ధరాత్రి కారులో ఇంటికి తరలించారు.



డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి

వారం తర్వాత బాధితురాలు మీడియాకు తెలుపడంతో థర్డ్ డిగ్రీ ఘటన వెలుగులోకి వచ్చింది. షాద్‌నగర్‌లోని అంబేద్కర్‌కాలనీలో 5వ పేజీలో

## ఈ దౌర్జన్యం ఇంకెంతకాలం?

- దళిత మహిళపై థర్డ్ డిగ్రీనా?
- ఇది పోలీసుల అధికార దుర్వినియోగానికి నిదర్శనం
- డీజీపీ చర్యలు తీసుకోవాలి
- మాజీ మంత్రి హరీశ్ డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 4 (నమస్తే తెలంగాణ) : చేయని నేరాన్ని ఒప్పుకోవాలని షాద్‌నగర్‌లో దళిత మహిళను పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడం హేయమైన చర్య అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రిమాండ్ చేయకుండా, మహిళా కానిస్టేబుల్ లేకుండా, కన్న కొడుకు ముందే సునీతను చిత్రహింసలకు గురిచేయడం పోలీసుల అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఆగ్రహం 5వ పేజీలో

# రాచకొండలో అరాచకకాండ!

### గుట్టల్లో గుట్టుగా భూదందా.. దశాబ్దాల కిందే అమ్ముడైన భూములకు మళ్లీ మళ్లీ రిజిస్ట్రేషన్లు

### మ్యుటేషన్ కాని చోట కాసుల పంట .. మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల్లో మాయగాళ్లు

- పలు సంస్థలకు భూములు అమ్మిన ఆకుల రాజయ్య
- కాలక్రమేణా ఆ భూములకు భారీగా పెరిగిన డిమాండ్
- ఇదే ఆసరాగా వాటిని తిరిగి విక్రయిస్తున్న దళారులు
- తక్కువ ధరకు వస్తుండటంతో రియల్ కంపెనీలూ క్యూ
- ఈసీలు చూడకుండానే అధికారుల డబుల్ రిజిస్ట్రేషన్
- దళారుల రాజ్యంగా మంచాల తహసీల్ కార్యాలయం

**ఎకరం 60 లక్షలకు పైనే ధర**

**15 లక్షలకే విక్రయం**

*రాచగొండ గుట్టల్లో అనకొండలు భూములు మింగుతున్నాయి. దశాబ్దాల క్రితమే అమ్ముడైన భూములను మళ్లీ మళ్లీ విక్రయిస్తున్నారు. రెవెన్యూ అధికారులూ చేతులు కలపడంతో దళారుల పంట పండుతున్నది. 60 లక్షలకు పైగా ధర పలుకుతున్న భూములను అప్పనంగా 10-20 లక్షలకే అమ్ముతామని ఎర వేస్తున్నారు. ఈసీలు చూడకుండానే అధికారులు రిజిస్ట్రేషన్లు చేస్తుండటంతో రియల్ఎస్టేట్ సంస్థలతోపాటు మధ్యతరగతి ప్రజలూ బాధితులుగా మిగులుతున్నారు.*

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 4 (నమస్తే తెలంగాణ)/ఇబ్రహీంపట్నం: రాచకొండ గుట్టల్లో భూ మాయ కొనసాగుతున్నది. దశాబ్దాల కిందటే అమ్ముడుపోయిన భూములకు మళ్లీ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. మ్యుటేషన్ కాకపోవడాన్ని ఆసరాగా చేసుకొని రియల్ దళారులు కొండలు, గుట్టల్లో కాసుల పంట పండించుకుంటున్నారు. గతంలోనే విక్రయించిన భూముల కదా.. అని పట్టాదారులు సైతం తక్కువ ధరకు అంగీకరిస్తుండటంతో రంగారెడ్డి జిల్లా మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల్లో డబుల్ రిజిస్ట్రేషన్ దందా పెద్ద ఎత్తున జరుగుతున్నది. ఎకరా కనీసంగా రూ.50-60 లక్షల ధర పలికే భూములు రూ.10-20 లక్షలలోపే వస్తుండటంతో కొన్ని రియల్ సంస్థలు ఇక్కడికి క్యూ కడుతున్నాయి. తక్కువ వస్తున్నాయంటూ కొందరు ప్రైవేటు వ్యక్తులు కూడా ఎకరాలకు ఎకరాలు కొనుగోలు చేసేందుకు ముందుకొస్తున్నారు. కానీ ఇవి గతంలోనే రిజిస్ట్రేషన్ అయ్యాయనే వాస్తవాన్ని మాత్రం దళారులు గోప్యంగా ఉంచుతున్నారు. దీంతో ముమ్మందు 10వ పేజీలో





రాచకొండ గుట్టల్లో భూముల డబుల్ రిజిస్ట్రేషన్ వివాదానికి మంచాల తహసీల్ కార్యాలయం కేంద్రబిందువుగా ఉన్నది. తహసీల్ కార్యాలయం రియల్ఎస్టేట్ వ్యాపారులు, దళారులకు అడ్డాగా మారింది. కార్యాలయంలో ఓ రెవెన్యూ అధికారి కుర్చీలో కూర్చున్న ప్రైవేటు వ్యక్తిని చిత్రంలో చూడొచ్చు.



## ఉత్తమ చిత్రంగా బలగం

- సినిమాకు 3 క్యాటగిరీల్లో ఫిల్మ్‌ఫేర్ అవార్డులు
- సినీ చరిత్రలోనే బలగం ఓ మైలురాయి: కేటీఆర్
- డైరెక్టర్ వేణుకు అభినందన
- షూటింగ్ అంతా సిరిసిల్లలోనే

10

## మరో 3 వేల కోట్ల అప్పు

- మళ్లీ రిజర్వుబ్యాంకు నుంచి పొందేందుకు చర్యలు
- 8 నెలల్లో 35 వేల కోట్ల బాకీ
- బడ్జెట్‌లో ప్రతిపాదించినట్టు 62వేల కోట్ల రుణమే లక్ష్యం

2



## ఐదు రోజులు వానలే వానలు

- రాష్ట్రంపై అల్పపీడన ప్రభావం
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

2




## యాపిల్ యూజర్లకు హైరిస్క్ వార్నింగ్

- ఐఫోన్, ఐప్యాడ్‌వాడేవారికి కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక
- ఓఎస్ అప్‌డేట్ చేసుకోవాలని సెర్ట్-ఇన్ అడ్వైజరీ జారీ

7









## ఎస్సీ రిజర్వేషన్ల అమలు ఎలా?

- నాడు ఉమ్మడి రాష్ట్ర జనాభా లెక్కల ఆధారంగా ఏబీసీడీగా వర్గీకరణ
- రాష్ట్ర విభజన తర్వాత క్షేత్రస్థాయిలో మారిన పరిస్థితులు
- కనీసం కులం సర్టిఫికెట్లనూ పొందలేకపోతున్న ఉపకులాలు
- కులగణనకు పెరుగుతున్న డిమాండ్
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయంపై అందరి చూపు

5

## ఎస్సీ వర్గీకరణ తీర్పుపై అప్పీల్ చేస్తాం

- ఉప వర్గీకరణ వల్ల అసలు ప్రయోజనం నెరవేరదు
- క్రీమీలేయర్‌నూ వ్యతిరేకిస్తాం
- కేంద్రమంత్రి పాశ్వాన్ వెల్లడి

5

- గత స్ఫూర్తి.. హరిత కీర్తి



కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన హరితహారం తెలంగాణకు దేశవ్యాప్త ఖ్యాతిని తెచ్చిపెట్టింది. రాష్ట్రంలో హరితశాతం పెరగడానికి దోహదపడింది. ఆదిలాబాద్ జిల్లా ముక్రా(కే) గ్రామంలో హరితహారంలో నాడు నాటిన మొక్కలు ఇలా పెరిగి నేటికీ పచ్చదనాన్ని పంచుతున్నాయి

## ధనమే లేని 'స్వచ్ఛదనం-పచ్చదనం'

- నేటి నుంచి 9 వరకు కార్యక్రమం
- నిధులే విడుదల చేయని సర్కారు
- పైసల్లేక దీనావస్థలో పంచాయతీలు
- పనులెలా చేయాలంటూ ఆవేదన

హైదరాబాద్, ఆగస్టు 4 (నమస్తే తెలంగాణ): గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది.. దోమలు ముసురుతున్నాయి.. సీజనల్ రోగాలతో ప్రజలు అల్లాడుతున్నారు.. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో పంచాయతీల్లో పాలనే పడకేసింది. బీఆర్ఎస్ పాలనలో ప్రగతిపథంలో ఉన్న పల్లెలు నేడు నిధుల్లేక దీనావస్థలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ దశలో ప్రభుత్వం సోమవారం నుంచి 5వ పేజీలో



లెబనాన్ ప్రయోగించిన రాకెట్లను అడ్డుకుంటున్న ఇజ్రాయెల్ ఐరన్ డోమ్

## యుద్ధం అంచున గల్ఫ్!

- విస్తృతమవుతున్న ఇజ్రాయెల్- హమాస్ వార్
- ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా ఇరాన్ దాడులు
- తాజాగా రాకెట్లతో విరుచుకుపడ్డ హెజ్బొల్లా
- గాజాపై ఇజ్రాయెల్ దాడిలో 18 మంది మృతి

టెహ్రాన్/టెల్ అవివ్, ఆగస్టు 4: ఇజ్రాయెల్, హమాస్ మిలిటెంట్ గ్రూపు మధ్య గత పది నెలలుగా కొనసాగుతున్న యుద్ధం మరింత విస్తృతమయ్యే అవకాశం కనిపిస్తున్నది. ఇది పశ్చిమాసియా అంతా పాకనున్నదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియా, లెబనాన్ రాజధాని బీరుట్‌లో హెజ్బొల్లా టాప్ కమాండర్ ఫౌద్ సుక్రు హత్యల నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ ఏ క్షణమైనా దాడులకు దిగవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఇరాన్ మద్దతు గల లెబనాన్ కేంద్రంగా 7వ పేజీలో

## రగులుతున్న బంగ్లాదేశ్

- రిజర్వేషన్ల వ్యతిరేక విద్యార్థి ఆందోళనలో చెలరేగిన హింస
- 90 మందికిపైగా మృతి
- వందల మందికి గాయాలు
- దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధింపు
- ప్రధాని రాజీనామాకు డిమాండ్

7



## హరీశ్‌రావు లేఖ.. దిగొచ్చిన సర్కార్

- మధ్యమానేరు ద్వారా నేటినుంచి సిద్దిపేట జిల్లా రిజర్వాయర్లకు నీటి ఎత్తిపోత
- లేఖకు బదులిస్తూ నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా వెల్లడి
- హర్షం వ్యక్తంచేస్తున్న అన్నదాతలు

2



## పురుగుమందు తాగిన మరో రైతు

- భూమిని ఆక్రమించారంటూ ఆత్మహత్యాయత్నం
- వేడుకున్నా వినకపోవడంతో అఘాయిత్యం
- ఖమ్మం పోలీసులు న్యాయం చేయడం లేదంటూ సెల్ఫీ వీడియో పోస్ట్ చేసిన వెంకటరెడ్డి

10